## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలన

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్-2023 అమలు



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

### జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం | 6 | మార్చి | 2025 ◆ పేజీలు : 4



# పనిచేసిన.... మోడీ మానియా...

2 లో..

కరీంనగర్-మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో ఎవరి ఊహలకు అందకుండా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఐదువేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించడంతో ఉత్తర తెలంగాణలో బీజేపీ మరింత పట్టు పెంచుకున్నట్లయింది. ముఖ్యంగా తొలిసారి ఓటర్లుగా నమోదు చేసుకున్న పట్టభద్రులు బీజేపీ వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ మానియా పనిచేసిందని చెప్పవచ్చు.

◆ కరీంనగర్ బ్యూరో, ప్రజాజ్యోతి



## ఇంటర్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ బి.సత్య ప్రసాద్

*జగిత్యాల, మార్చి 5, (ప్రజాజ్యోతి)*

పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజి,ఎస్ కె ఎన్ ఆర్ ,ఉమెన్స్ కళాశాల, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ, ఎన్ఎస్వి జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్ లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్. జిల్లాలో మొత్తం విద్యార్థులు 14,450 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారని వీరి కోసం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పరీక్ష కేంద్రాల పరిసరాలు ప్రాంతాలలో బిఎన్ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యంనీ తాజాగా 5 నిమిషాలు సడలిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ తెలిపారు. ఇంటర్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. కలెక్టర్ వెంట ఇంటర్మీడియట్ అధికారి నారాయణ, రామ్ మోహన్, పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో, నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఎఎస్

నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



2 లో...

## కాంగ్రెస్ సర్కార్ తో పేద ప్రజల సొంతింటి కల నేరవేరబోతుంది..

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు...

నియోజకవర్గానికి నాలుగు సంవత్సరాలల్లో 14 వేల ఇండ్లు..

లబ్ధిదారులు ఎవరు దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోకూడదు..

కాంగ్రెస్ సర్కార్ లో దళారి వ్యవస్థకు తావు లేదు..

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు

*పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 5, (ప్రజాజ్యోతి)*



ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో బుధవారం రోజున ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద

మిగతా 2 లో...

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలన

**రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్**

**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎన్ ఎన్ ఎస్-2023 అమలు**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), మార్చి 5:

గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల , రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ఓ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో, నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

**– జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్**

**--నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం – జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**



జగిత్యాల బ్యూరో,మార్చి 5, (ప్రజాజ్యోతి)

జగిత్యాల పట్టణంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డాగ్స్ కెన్నెల్స్ రూమ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్.బుధవారం రోజున జగిత్యాల పట్టణంలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానం లో పోలీస్ శాఖ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ముందుగా కలెక్టర్ పోలీస్ లచే గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ జగిత్యాల (పోలీస్ డాగ్స్ ) నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని అన్నారు.పోలీస్ లు జగిత్యాలలో ఇంతకు ముందు ఎస్ఆర్ఎస్పి క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ కలెక్టర్ యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. జగిత్యాల నేరాల నిరోధం, విచారణ మరియు భద్రతా పరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత మరియు ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయి అని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి ఎస్పీ అశోక్ కుమార్ ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎస్పీ అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పనిచేసిన మోడీ మానియా...

కరీంనగర్ బ్యూరో, మార్చి 05, (ప్రజాజ్యోతి) కరీంనగర్-మెదక్ -నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో ఎవరి ఊహలకు అందకుండా బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఐదువేల పైచిలుకు ఓట్లతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి విజయం సాధించడంతో ఉత్తర తెలంగాణాలో బీజేపీ మరింత పట్టు పెంచుకున్నట్లయింది. ముఖ్యంగా తొలిసారి ఓటర్లుగా నమోదు చేసుకున్న పట్టభద్రులు బీజేపీ వైపు మొగ్గు చూపినట్లు స్పష్టమవుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ మానియా పనిచేసిందని చెప్పవచ్చు. ఈ ఎన్నికల సమయంలో కుంభమేళా జరగడం, కుంభమేళాలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చేసిన ఏర్పాట్లు, పుణ్య స్నానాలు సెంటిమెంట్ ను మరింత పెంచినట్లయింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో అయోధ్య రామమందిరం ఎలా అయితే పని చేసిందో పట్టభద్రుల ఎన్నికల్లో కుంభమేళా ఎఫెక్ట్ కూడా పనిచేసిందని చెప్పవచ్చు. దీనికితోడు మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన ఆదాయ పన్ను పరిమితి 12 లక్షల వరకు పెంచడంతో ప్రభుత్వ ఉద్యోగులతోపాటు,ఐటీ ఉద్యోగులకు కలిసి వచ్చిందని చెప్పవచ్చు. నిజానికి అంజిరెడ్డి ఓటర్లను టచ్ చేయకున్నా ఆయన గెలుపొందడం విశేషం. మోడీ ప్రభావంతోపాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తోపాటు పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించడం అంజిరెడ్డికి కలిసి వచ్చిన అంశంగా చెప్పవచ్చు.

### కన్నీటి పర్యంతమైన నరేందర్ రెడ్డి

బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ రెండవ ప్రాధాన్యత ఓట్లు లెక్కిస్తుండగానే కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి బయటకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. కష్టపడి ప్రతి ఓటరును కలిసినా తాను గెలుపు దగ్గరలోకి వచ్చి ఓటమి పాలు కావడంతో కన్నీటిపర్యంతమయ్యారు. నరేందర్ రెడ్డితో పాటు కౌంటింగ్ హాలు నుంచి ఆయన ఏజెంట్లు, కాంగ్రెస్ నాయకులు బయటకు వెళ్లారు.

### కాంగ్రెస్ లో లోపించిన ఐక్యత...

కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి పోరాడి ఓడాడని చెప్పవచ్చు. ఆయన గెలుపు అంచులదాక వచ్చారు. కానీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఫలితం లేకుండా పోయింది. రాష్ట్ర మంత్రులలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తప్ప ఎవరు కూడా గెలుపును తమ భుజాలపై వేసుకోలేదని చెప్పవచ్చు. శ్రీధర్ బాబు ఇలాకాలో మూడు రౌండ్లలో నరేందర్ రెడ్డికి లీడ్ రావడం ఇందుకు నిదర్శనం. నరేందర్ రెడ్డి తన స్వంత సైన్యంతో చివరి వరకు ప్రయత్నించారు. నరేందర్ రెడ్డి ప్రయత్నానికి అనుగుణంగా కొన్నిచోట్ల మినహా అంతటా కాంగ్రెస్ శ్రేణులు పూర్తి స్థాయిలో సహకరించకపోవడం ఆయన ఓటమికి కారణంగా చెప్పవచ్చు.

## కాంగ్రెస్ సర్కార్ తో పేద ప్రజల

# సొంతింటి కల నేరవేరబోతుంది..

(మొదటి పేజీ తరువాయి...)

ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగా మొదటి విడుతగా ఓదెల మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయి అన్నారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. నాలుగు సంవత్సరాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున 14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి



ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది అన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గతంలో కట్టిన ఇండ్లకు గాని ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే పకడ్బందీగా పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూలప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి,డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్,రెడ్డి ర జినీకాంత్, ఆ కుల మహేందర్,అక్కం రమేష్,మనోహర్ రావు,రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నంద్రా తిరుపతి, జీల తిరుపతి, ఐలయ్య, కుమార్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు ప్రజాప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సీపీ

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి 5:

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ రామగుండం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, రికార్డులను సీపీ పరిశీలించారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## రామాలయం హుండీ ఆదాయం లెక్కింపు

జమ్మికుంట, మార్చి5, ( ప్రజాజ్యోతి ):

ఇల్లందకుంట మండల కేంద్రం లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం లో ఆగస్టు నెల నుండి ఫిబ్రవరి వరకు హుండీలో వేసిన ఆదాయం లెక్కింపు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి కె సుధాకర్ తెలిపారు..కరీంనగర్ జిల్లా దేవాదాయ పరిశీలకులు పి.సత్యనారాయణ హాజరయ్యారు.. హుండీ ఆదాయం 7నెలలకు గాను 5,45,847 రూపాయలు వచ్చినట్లు తెలిపారు.. ఈ లెక్కింపు కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కమలం వికసిస్తుందా?

**చొప్పదండి, మార్చి 5 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో కమలం వికసిస్తుందా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం లోకి రాబోతుందా అంటే అవుననే చర్చ నడుస్తుంది రాజకీయవర్గాల్లో.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్ అభ్యర్థి మల్క కొమరయ్య, గ్రాడ్యుయేట్ అభ్యర్థి అంజిరెడ్డి విజయం సాధించ డంతో ఈ అభిప్రాయాలకు తావి స్తోంది. అధికార పార్టీని కాదని ,ప్రతి పక్ష పార్టీ బలపరిచిన అభ్యర్థిని కాదని ఎమ్మెల్సీ ఓటర్లు కమలాన్ని బలపర చడం రాబోయే రోజులకు సూచన అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఇంతకుముందే బిజెపి గెలిస్తే బీసీ ముఖ్యమంత్రి అవుతారని ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపింది. రాబోయే

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ నినాదం ఫలిస్తుందా?

అసెంబ్లీ ఎన్నికల్లో ఆ అంశమే ప్రధాన స్తంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బీసీ వర్గాల్లో కొంత చలనం మొదలైంది. ప్రసన్న హరికృష్ణ పరా జయం పాలైనప్పటికీ బీసీ నినాదానికి మాత్రం బలం చేకూరింది. ఇది భవిష్య త్తులో బీసీ సీఎం కావడానికి ఉపయో గపడుతుందని రాజకీయ పరిశీల కులు భావిస్తున్నారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రచారమే పని చేసిందని మరి కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. 317 జిఓ పై కొట్లాడా మని, కేసులు ఎదుర్కొన్నామని, లాటి దెబ్బలు తిన్నామని భావోద్వేగంతో ప్రచారం చేయడం తమకు కలిసి వచ్చిందని బిజెపి వర్గాలు అంటు న్నాయి .ఏది ఏమైనా 10 సంవత్స రాలు గత ప్రభుత్వం మూట కట్టుకున్న అపప్రద కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సంవ త్సరంలోనే మూట కట్టుకుందని రాజ కీయ పరిశీలకులు అంటున్నారు. ప్రస్తుత రాజకీయ తాజా పరిస్థితులను పరిశీలిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ గడ్డు పరిస్థితి ఎదుర్కొనే అవకాశం ఉందని భావిస్తున్నారు. కేంద్రంలో సమర్థవం తమైన నాయకత్వం ఉండడం స్థానిక ఎన్నికల్లో బిజెపికి కలిసి వచ్చే అంశంగా భావిస్తున్నారు. బిఆర్ఎస్ పుంజుకోకపోవడం, అధికార పార్టీపై వ్యతిరేకత బిజెపికి లాబించే అవకా శాలు కనబడుతున్నాయని అంటు న్నారు. రాష్ట్రంలో బిజెపి తృతీయ ప్రత్యామ్నాయంగా ఎదిగినట్లేనని పలు వురు భావిస్తున్నారు. బిజెపి శ్రేణులు ఎమ్మెల్సీ ఎన్నికల విజయంతో సంబ రాలు జరుపుకున్నారు. రెట్టించిన ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల కథనరంగంలో దూకడానికి సిద్ధమవు తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తమ పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని బిజెపి కార్యక ర్తలు ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో ట్విన్నింగ్ డే వేడుకలు



**జమ్మికుంట, మార్చి5, ( ప్రజాజ్యోతి ):**

ప్రభుత్వ పాఠశాలలను ఆధునిక పరిశోధన కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎం శ్రీ) పథకం లో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం ఎంపి యుపిఎస్ పాఠశాల విద్యార్థులను జమ్మికుంట మండలంలోని కోరపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల ను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా జమ్మికుంట మండల విద్యాధికారి హేమలత హాజరయ్యారు.. ఈ కార్య క్రమంలో పిల్లలకు నూతన పరిచయాలు, ఒకరికొకరు సహాయ సహకా రాలు అందించుకునే విధానం అవగాన కల్పించారు.. అనంతరం ఆటలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, పురుషోత్తమ మూర్తి,రాజిరెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్, బలరాం,కుమారి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## దొంగతనం కేసుల్లో వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు




**జగిత్యాల క్రైమ్,మార్చి 5, (ప్రజాజ్యోతి).**

కోరుట్ల, ధర్మపురి, జగిత్యాల లోని పలు దేవాలయాల్లో చోరబడి విలువైన ఆభర ణాలు, హుండీలలోని నగదు ఎత్తుకెళ్లిన ఊబుధి శేఖర్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్టు తెలిపిన డిఎస్పీ రఘు చందర్ తెలిపారు.మరో నిందితురాలు లక్ష్మి పరారీలో ఉందని, నిండితుని వద్ద నుండి రూ 50,000 నగదు, రాగి, ఇత్తడి ఆభా రణాలు స్వాదీనం చేసుకున్నామన్నారు.2 రోజుల క్రితం నర్సింగ్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో దొంగతనాలకు పాల్పడిన బాల నేరస్తుడిని కూడా పట్టుకుని జువైనల్ హోమ్ కు తరలించామన్నారు.ఈ సమావేశంలో జగిత్యాల టౌన్ సిఐ వేణు గోపాల్,ఎస్ఐ కిరణ్ లు పాల్గొన్నారు.



## కేరళ హై స్కూల్ లో సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు



**కోరుట్ల మార్చి 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియంలో హై స్కూల్ లో బుధవారం సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కోరుట్ల రెండవ ఎస్సై రామచంద్రం గౌడ్ పాల్గొని సైబర్ క్రైమ్ ఎలా జరుగుతుందో, సైబర్ డ్రైమ్ వల్ల ప్రజలు ఎలా మోసపోతున్నారో తెలిపారు. డ్రగ్స్ వల్ల ఎలాంటి నష్టాలు కలుగు తాయో వివరించారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల ప్రాణాలు కూడా పోతా యని తెలిపారు. సైబర్ నెంబర్ నుండి కాల్ వస్తే ఎలా స్పందించాలి, వాటి వల్ల జరిగే మోసాలను గురించి విద్యార్థులకు తెలిపారు. సైబర్ మోసాల పట్ల మనం కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ బారి, పిన్సిపాల్ సెలినా బారి, ఛైర్మన్ హాది, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభ కనబర్చిన 'గౌతమ్' ఉన్నత పాఠశాల విద్యార్థులు



**కోరుట్ల మార్చి 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కరాటే త్రైక్వాండో అండర్ 29, 55 కె.జి, పూమేసే టైక్ వాండోలో కాజా సుభానోద్దీన్ (09,వ తరగతి), అంబటి నిత్వికేశ్వర్ (05,వ తరగతి) జిల్లా స్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్స్, కాజా అసీరుద్దీన్, అంబటి హితిశ్వ అండర్ 26, 22 కె.జి లో జిల్లా స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో గౌతమ్ ఉన్నత పాఠశాలల వ్యవస్థాపకులు కరస్పాండెంట్ ఎం.ఏ.గఫార్ పాల్గొని కరాటేలో మెడల్స్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠ శాల కరస్పాండెంట్ ఎంఏ.గఫార్ మాట్లాడుతూ కరాటే వంటి క్రీడలు నేటి రోజులలో బాల బాలికలకు ఎంతో అవసరమని, స్వీయరక్షణ కొరకు అందరు కరాటే నేర్చుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని అన్నారు. క్రీడలు శారీ రక ధృడత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి కూడా ఉపయోగ పడతా యని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.ఏ గఫార్, ప్రెసిడెంట్ ఎం.ఏ.కిజర్, జాయింట్ సెక్రటరీ ఎం.ఏ.అఫ్రోజ్, ప్రిన్సి పాల్ గోపి మారసి, క్రిస్టినా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**-- సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం.**

**జగిత్యాల్ టౌన్,మార్చి 5, (ప్రజాజ్యోతి)**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరా లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగా హన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్



సెల్ డిఎస్పీ డి.వి రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా బుధవారం రోజున నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సైబర్ క్రైం, షీ టీం పై అవగాహన కల్పిం చడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివార ణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుతం డిజిటల్ అరెస్ట్ , జాబ్ ఫ్రాడ్ , సైబర్ స్లావరీ , సైబర్ స్టాకింగ్ ,ఏపీకె ఫైల్ ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండా లని సూచించారు. అదేవిధంగా వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకో వాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యెక్క కార్యక్రమం లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్ లైన్ మోసాలు పెరుగుతున్న నేప థ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.అదే విదంగా మహిళలు హక్కులు , రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధిం పులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశా లలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మా యిలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పొక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.



# కాంగ్రెస్ అంటేనే కరువన్నది అక్షర సత్యం





**-- రైతుల కష్టం పశువుల పాలు**

**-- దానికి నిదర్శనం ఈ ఎండిన పంటలు**

*జగిత్యాల అర్బన్, మార్చి 5, (ప్రజాజ్యోతి)*

కాంగ్రెస్ అంటేనే కరువు అన్న మాటలు ప్రభుత్వం వచ్చాక కళ్ళకు కట్టినట్టు వారి పాలనతో చూపిస్తుందని అని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు జగిత్యాల నియోజకవర్గం లోని సారంగపూర్ మండలంలో బుధవారం దావా వసంత సురేష్ పర్యటించారు. మండలంలోని పోతారం లో పండించిన పంటలకు సాగు నీరందక ఎండిన పంట పొలాలను ఆమె పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. గత కేసీఆర్ పాలన ఒక స్వర్ణయుగం, ఎండిన, నేర్రెలు బారిన నేలలకు సాగు నీరు అందించి బంజారు భూములను కాళేశ్వరం నీళ్లతో సస్యశ్యామలం చేసి, టేలెండ్ ప్రాంతాలకు సైతం జల సిరులు అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. రైతు బాధలు తెలిసిన వ్యక్తిగ రైతులకు అండగా నిలిచారాని, రైతు బంధు, 24 గంటల కరెంట్, రైతు భీమా, రుణ మాఫీ లాంటి పథకాలను అమలు చేసి రైతు బంధావుడిగా కేసీఆర్ వారి హృదయాల్లో చెరగని స్థానాం సంపాదించుకున్నరన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన స్వర్ణయుగం అయితే 14 నెలల కాంగ్రెస్ పాలన రైతు పాలిట రాక్షస పాలన గా మారిందని ఏద్దేవా చేశారు. అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి అమలు చేయకుండా అన్ని వర్గాలను మోసం చేశిందన్నారు. ప్రస్తుతం తెలంగాణ నడుస్తున్న ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే పాలకులు ప్రజలను మభ్య పెట్టి రైతులను వంచించారని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన అంటే కరువుకు కేరాఫ్ అన్న మాటలు ప్రజాక్షేత్రంలో కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో టేలెండ్ గ్రామాలకు నీరందక రైతులు గోస పడుతూ తన పంటలను ఎండ బెట్టుకునే పరిస్థితికి వచ్చిందన్నారు. సాగు నీరు లేక, భూ గర్భ జలాలు అడుగంటి మళ్ళీ ఉమ్మడి పాలన పరిస్థితికి అద్దం పట్టేలా పరిస్థితి గొచరిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక నేతలు స్పందించి నీరులేక ఎండుతున్న పంటలను కాపాడు కునేందుకు, చివరి ఆయకట్ట వరకు నీరండించేలా చొరవ చూపి, రైతంగం ను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు మాజీ సర్పంచ్ బైరి మల్లేష్,రైతులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతర పట్నాలలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్పర్సన్ దావసంత సురేష్




*జగిత్యాల అర్బన్,మార్చి 5, (ప్రజాజ్యోతి)*

బుదవారం రోజున సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి రాజ రాజేశ్వర మరియు ఎల్లమ్మ జాతర మరియు పట్నాలు కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ కార్యక్రమంలో సాగి సత్యం రావు,ఏండబెట్ల ప్రసాద్, జంజూరు రాజన్న, సాంబారి గంగాధర్, తోట మల్లేశం,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మహిపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హన్మంతు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో పురాతన నాణాలు లభ్యం

*జగిత్యాల అర్బన్,మార్చి 5, (ప్రజాజ్యోతి).*



జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలం బతికేపల్లి గ్రామ శివారులో పెద్దగుట్ట వద్ద ఉపాధి హామీ పనులు చేస్తుండగా 20 పురాతన వెండి నాణాలు బయట పడ్డాయి. వెండి నాణాలపై ఉర్దూ భాష ఉంది.నాణాలను పురావస్తు శాఖ అధికారులకు అప్పగించిన పోలీస్, రెవెన్యూ అధికారులు.

## వార్డు లోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన వార్డు ప్రజలు



*జగిత్యాల్ టౌన్,మార్చ్ 5, (ప్రజాజ్యోతి).*

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు 25 వ వార్డు నందు పొన్నాల గార్డెన్ చౌరస్తా నుండి చింతకుంట చెరువు వరకు ప్రవహించే పెద్ద డ్రైనేజీ వేసవికాలంలో శుభ్రం చేయాలని లేనియెడల వర్షాకాలం చాలా ఇబ్బందులకు గురవుతుందని ఎమ్మెల్యే కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది అని ప్రజలు మా ప్రతినిధితో పేర్కొన్నారు దానికి గాను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తక్షణమే స్పందించి కమీషనర్ కి చెప్పడం జరిగింది అతి త్వరలో ఆ కాలవను శుభ్రపరుస్తారని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్,ఆరుముళ్ళ పవన్, ఆరుముళ్ళ వంశీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా సైన్స్ ఫెయిర్

*కొడిమ్యాల, మార్చి 05, (ప్రజాజ్యోతి):*




మండలం నాచుపల్లి గ్రామంలోని వాసవి హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను క్రిసాలిస్ డే పేరుతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్ మాట్లాడుతూ.. సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకతను, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామని అన్నారు.సైన్స్ ఫెయిర్ లో భాగంగా విద్యార్థులు సంస్కృతి, సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు,హైడ్రాలిక్ మిషన్స్,నానోట్యూబ్ నమూనా,ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్,ఫుడ్ కోర్టు,స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.మెడికల్ క్యాంప్ లో తల్లి దండ్రులు తమ వైద్య పరీక్షలు చేయించుకొని.. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు.వాటితో పాటు ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక,రసాయన, సాంఘీక శాస్త్ర, జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసిన జిల్లా రెడ్డి సంఘ సభ్యులు



*జగిత్యాల టౌన్,మార్చి 5, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల జిల్లా రెడ్డి జన వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం సభ్యులు.జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ సంఘానికి స్థలాన్ని కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన స్థలం కేటాయించడం గురించి చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

## నిరుపేద కుటుంబానికి చేయూత

*కొడిమ్యాల,మార్చి 05,(ప్రజాజ్యోతి):*




మండలం నాచుపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి ఏలేటి కమలాకర్ రెడ్డి అండగా నిలిచాడు.గ్రామానికి చెందిన చిర్ర పౌల్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా ఆయన కుటుంబానికి కమలాకర్ రెడ్డి రూ.5 వేల రూపాయల విలువగల బియ్యం,నిత్యావసర సరుకులు అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



*జగిత్యాల, మార్చి 5, (ప్రజాజ్యోతి)*

జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ కు చెందిన కడారి గంగాధర్ మంగళవారం రోజు రాత్రి ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటో ఢీకొన్న ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్..

